## మరో చారిత్రిక ఘటనకు వేదిక కానున్న ఖమ్మం



(ఫైల్)

-18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ
-హాజరుకానున్న డి. రాజా, నారాయణ, సిఎం రేవంత్‌రెడ్డి

6 లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 17 | జనవరి | 2026
పేజీలు : 8

# దేశ సంపద రక్షణలో కమ్యూనిస్టులు




-చారిత్రిక ఘటనలో భాగస్వాములు కండి
-మా నినాదాలే పరిపాలనా నిర్ణయాలు
-స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర పాలకులు
-మీడియా సమావేశంలో కూనంనేని

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సభ చరిత్రలో నిలిచి పోనుందని, ఈ చారిత్రిక ఘటనలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం ఎస్‌ఆర్ అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల మైదానంలో జరిగే సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం సభ కమ్యూనిస్టుల పురోగమనానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదం లక్ష్యంతో పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా మా నినాదాలే పాలకుల విధాన నిర్ణయాలుగా మారాయని గతంలో బ్యాంకుల జాతీయకరణ, మిగులు భూముల పంపిణీ, దున్నే వానికే భూమి సహా పలు సంక్షేమ పథకాలు, కమ్యూనిస్టు నినాదాలు, పోరాటాల కారణంగానే చట్టాలుగా మారి అమలయ్యాయని కూనంనేని తెలిపారు. 21వ శతాబ్దంలోనూ జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. దేశ సంపద రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణను కమ్యూనిస్టులు బాధ్యతగా స్వీకరించారని కమ్యూనిస్టులు లేకుంటే ఎల్ఐసి, బ్యాంకులు, రైల్వేలు, కోల్ ఇండియా సహా దేశీయ సుప్రసిద్ధ సంస్థలు ఎప్పుడో ప్రైవేట్ శక్తుల పరమయ్యేవని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం ప్రజా సంక్షేమం, హక్కుల

మిగతా 2లో..




## హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే..



-ఆటో ర్యాలీని ప్రారంభించిన సిపిఐ నేత ప్రకాష్‌బాబు

2 లో

## సభా వేదికను పరిశీలించిన కూనంనేని, బాగం



2 లో

## శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



కొణిజర్లలో వంద అడుగుల సిపిఐ జెండాతో ప్రదర్శన

2లో..



సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ముస్తాబైన ఖమ్మం జిల్లా కార్యాలయం

# సిపిఐ శతాబ్ది సభకు తరలిరండి

-ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పిలుపు

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి విజ్ఞప్తి చేశారు. మహిళా సమాఖ్య జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మహిళల హక్కు ల కోసం నికరంగా నిలబడి పోరాడింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. నాటి సతీసహగమన దురాచారం నుండి ఇప్పటి వేధింపుల వరకు మహిళల పక్షాన నిలబడిన మహిళలకు కమ్యూనిస్టులు రక్షణగా నిలిచారన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మహిళల వేధింపులకు వినియోగించడం శోచనీయమన్నారు. మహిళా ఐక్య పోరాటాల అవసరం మరింతగా పెరిగిందని లతాదేవి



తెలిపారు. 18న ఖమ్మంలో జరిగే ప్రదర్శన బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈసమావేశంలో సిహెచ్ సీతామహాలక్ష్మి, మందడపు రాణి, బత్తినేని నీరజ, పోటు మమత, ఒరుగంటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు

ప్రజాపక్షం/చింతకాని : వందేళ్ల సుదీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయ డంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు పేర్కొన్నారు. శుక్రవారం చింతకాని లో ఏర్పాటు చేసిన విలే



కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 18న సాయంత్రం 3 గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. నలభై దేశాల నుండి ప్రతినిధులతో పాటు జాతీయ కార్యదర్శి రాజా, సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, లక్షలాది మంది కార్యకర్తలు హాజరవుతున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా హాజరవుతున్నారని చింతకాని మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉన్న వాహనాలతో భారీగా తరలిరానున్నారన్నారు.. రైతులు, మహిళలు, యువత, శ్రామిక కార్మికులు అన్ని వర్గాలు దండులా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వాసు, కరీముల్లా, సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉంది

-ఎర్రజెండాలు ఒకే గొడుగు కిందకు ఖమ్మం సభ వేదిక

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్



ప్రజాపక్షం/నేలకొండపల్లి : కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తెలిపారు. స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ లో శుక్రవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంతా ఒకే తాటిపై రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందేళ్లు ను పూర్తి చేసుకున్న సీపీఐ ఖమ్మంలో ఈ నెల 18 న బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కమ్యూనిస్టులు ఒకే గొడుగు కింద కు వచ్చే విధంగా కార్యచరణ వేదిక గా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం సభకు నేలకొండపల్లి నుంచి భారీ ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు. జాతీయ నాయకుల వేషధారణ. డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నటు తెలిపారు. 3 వేల మందితో పెద ఎతునర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు. వామపక్షాలు ఏకతాటి పై రానున్నట్లు తెలిపారు. ఖమ్మం సభ కు అన్ని ఎర్ర జెండా పార్టీలను అహ్వానిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శన ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లె బోయిన ఉపేందర్, అనంతు పుల్లయ్య, కాశిబోయిన అయోధ్య, ఎలగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/చింతకాని : సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ నేరడ శాఖ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నేరడ సర్పంచ్ దూసరి నేతీజీ మాట్లాడుతూ పార్టీ శతవసంతాల సందర్భంగా సంక్రాంతి పర్వదినాన మహిళల్లో ప్రతిభను వెలికితీసేం



దుకు పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు చాటేలా మహిళలు ముగ్గులు వేశారని అన్నారు. పార్టీ శతవసంతాల సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు మహిళలు, యువత నేరడ గ్రామం నుండి భారీగా తరలిరావాలన్నారు. పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి, నాయకులు మట్టా రవి, పొట్టపల్లి కోటయ్య, అనపు రెడ్డి గురుమూర్తి, పులిపాటి వెంకన్న, యువత, మహిళలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

-జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్రీజ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి. శ్రీజ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనపై అధికారిక సమాచారం, మినిట్ టూ మినిట్ షెడ్యూల్ వచ్చే లోపు అవసరమైన సన్నద్ధత ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు జరగాలన్నారు. వాహనాలను ముందస్తు గానే చెక్ చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో పూర్తి బందోబస్తు ఉండాలన్నారు. రూరల్‌లోని నర్సింగ్ కళాశాల, సర్దార్ పటేల్ మైదానం హెలిప్యాడ్ ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్య



మంత్రి పర్యటనకు విధులు నిర్వహించే అధికారులు ప్రత్యేకమైన ఐడి కార్డులు అందించాలని మీడియాతో సమన్వయం చేసుకుంటూ మంచి కవరేజ్ వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బ్రీఫ్ నోట్స్ శాఖల వారీగా అధికారులు తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

# భట్టిని కలిసిన సర్పంచ్ మేడూరి

ప్రజాపక్షం/వైరా: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కని మదిర క్యాంపు కార్యాలయంలో గొల్లపూడి సర్పంచ్ మేడూరి రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు ఉప ముఖ్యమంత్రికి పం డుగ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తి పూర్వకంగా దేవుని పటాన్ని బ హూకరించి ఆశీస్సులు అందజేశారు. గొల్లపూడి గ్రామ అభివృద్ధికి సంబంధిం



చిన పలు అంశాలను సర్పంచ్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గొల్లపూడి పులిగుట్ట రోడ్డు సమస్యను వివరించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్థులకు, రైతులకు, భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన కోరారు. సర్పంచ్ విన్నపాన్ని సాదరంగా విన్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పులిగుట్ట రోడ్డు పనుల పట్ల సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్య క్షులు షేక్‌సైదా, మిట్టపల్లి సతీష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పెండ్యాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/వైరా: కెజి సిరిపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ పోటీల్లో పాల్గొన్నారు. మహిళలు ఆకర్షణీయంగా వేసిన ముగ్గులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై పుప్పాల రామారావు చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావుని అభినందిస్తూ ముగ్గులు వుసిన మహిళలకు గ్రామ, గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి,



సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వలన మానవ సంబంధాలు మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన దేశ నాగరికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు.

# ఫేక్ లింకులను ఓపెన్ చేయవద్దు : ఎస్సై

ప్రజాపక్షం/వైరా: రూ.5వేలు వస్తాయి లింక్స్ షేర్ చేస్తే అని వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ వస్తున్నాయ్, ఇలాంటి ఫేక్ లింక్స్ చాలా ప్రమాదం, సైబర్ నేరగాళ్ల చేతులకి దొరికిపోతాము, ఫోన్‌లు హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, మాయలు చెప్పి లింకులు పంపే వారి మాటలు నమ్మకండి, ఎలాంటి డబ్బులు రావు. అలాంటి ప్రమాదకర లింకులను ఇతర గ్రూప్‌లకి పంపించకండి అని వైరా ఎస్సై పుప్పాల రామారావు ప్రజలకు సూచించారు.



# ప్రారంభం కాకముందే గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ప్రమాదాలు

- పలువురికి తీవ్ర గాయాలు హాస్పిటల్‌కి తరలింపు

ప్రజాపక్షం/వైరా: గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభానికి ముందే ప్రమాదాలకు నిలయంగా మారింది. శుక్రవార ం ఉదయం వైరా సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేకు కార్లు ఢీకొనడం, అదేవిధంగా తల్లాడ మండలం పినపాక సమీపంపై వద్ద లారీ ట్యాంకర్‌ను కారులు ఢీకొనడం ఘటన చోటు చేసుకుంది. సంక్రాంతి సబరాల్లో పాల్గొనడానికి వెళ్లిన వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు హాస్పిటల్‌కి తరలించారు. మరి కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదాలకు గల కారణాలను విచారణ చేపట్టారు. అతివేగంగా వాహనాలు దూసుకుపోవడమే ప్రమాదాలకు కారణమని పలువురు తెలుపుతున్నారు.



# మురిసేలా ఐనాల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/వైరా: పయనాల వారి ఆత్మీయ సమేళనం మూడు తరాల వారు అందరూ ఏకంగా 250 మంది ఒకే చోట చేరిన అలాంటి మహాద్భుతానికి వేదికైంది. కనకగిరి సిరిపురం సంక్రాంతి పండుగ పర్వదినాన ఐనాల గురవయ్య, కనకమ్మ కుటుంబ సభ్యులందరూ కనకగిరి సిరిపురంలోని మట్టూరి వీరయ్య



మామిడి తోటలో ఈ మహా అద్భుతానికి శ్రీకారం చుట్టారు. వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒక్కటై ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మరిచిపోయారు.

# మరో చారిత్రిక ఘటనకు వేదిక కానున్న ఖమ్మం

**-18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ**
**-హాజరుకానున్న డి. రాజా, నారాయణ, సిఎం రేవంత్‌రెడ్డి**



(ఫైల్)


(ఫైల్)


(ఫైల్)


(ఫైల్)

ఖమ్మం విప్లవోద్యమాల గుమ్మం. దేశ స్వాతంత్ర్యానికి ముందు ఆ తర్వాత ఎన్నెన్నో ఘటనలకు వేదికైంది. ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నిన్న మొన్నటి తెలంగాణ  సాధనోద్యమం ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగిన పోరాటాల వరకు ఖమ్మంకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ప్రతి పల్లెకు, ప్రతి చెట్టుకు, పుట్టకు ఒక చరిత్ర ఉంది. ఆ చరిత్ర కమ్యూనిస్టు పార్టీతో ముడిపడింది. ఉమ్మడి జిల్లాకు చెందిన నేతల త్యాగాలు, పోరాటాలు, నిజాయితీ నిత్య స్మరణీయం. తొలి దశలో సిపిఐ తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్నా, తెలంగాణ సాయుధ పోరాటంతో గ్రామ గ్రామాన ఎర్ర జెండా రెపరెపలాడింది. ఎందరో యోధులు సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. మంచి ఊపు మీద ఉన్న కమ్యూనిస్టు పార్టీకి చీలిక తీరని శాపంగా మారింది. 1964లో వచ్చిన చీలిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐని నామమాత్రం చేసింది.

## చీలిక నుంచి బలోపేతం...

1964లో చీలిక తర్వాత సిపిఐ నుండి సిపిఐ(ఎం)గా వీడిపోయింది. ఆ తర్వాత సిపిఐ(ఎం) నుండి సిపిఐ (ఎంఎల్) ఏర్పాటు తదనంతర పరిణామాలు అందరికీ తెలిసిందే. 1964లో ఉమ్మడిజిల్లాలో సిపిఐ  నామ మాత్రంగా మిగిలింది. ప్రధాన నాయకత్వం, ప్రజలు సిపిఐ(ఎం)వైపు వెళ్లగా నల్లమల గిరిప్రసాద్, రావెళ్ల జానకిరామయ్య, కర్నాటి కృష్ణయ్య, పువ్వాడ నాగేశ్వరరావు, ఎం. కొమరయ్య, సర్వదేవభట్ల రామనాథం, విఠల్‌రావు లాంటి అతి కొద్ది మంది మాత్రమే సిపిఐలో మిగిలారు. 1970 తర్వాత మహ్మద్ రజబ్‌అలీ నాయకత్వంలో పెద్ద సంఖ్యలో సిపిఐలో చేరడంతో సిపిఐ పురోగమనం ప్రారంభమైంది. 1980 నాటికి జిల్లాలో సిపిఐ ఒక బలీయ రాజకీయ శక్తిగా నిలిచింది. 1980 దశకంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా లక్షలాది మందిని సమీకరించి ఖమ్మంలో సభ జరిపి తన సత్తాను చాటింది. 1981లో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో స్థానిక సంస్థల నుండి పోటీ చేసిన పువ్వాడ నాగేశ్వరరావు మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డిని ఓడించి చట్ట సభలో అడుగుపెట్టారు. 1983లో ఎన్‌టిఆర్ ప్రభంజనాన్ని తట్టుకుని కమ్యూనిస్టులు ఆరు స్థానాల్లో విజయం సాధించారు. సిపిఐ నుంచి మహ్మద్ రజబ్‌అలీ (సుజాతనగర్), బి. భూపతిరావు (పాలేరు), ఊకె అబ్బయ్య (బూర్గంపాడు)నుంచి గెలుపొందగా సిపిఐ(ఎం) నుంచి మంచికంటి రామకిషన్ రావు (ఖమ్మం), ముర్ల ఎర్రయ్యరెడ్డి (భద్రాచలం), సిపిఐ(ఎంఎల్) నుండి గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) విజయం సాధించారు. కాంగ్రెస్ , మధిర, సత్తుపల్లిలోనూ టిడిపి కొత్తగూడెంలోనూ విజయం సాధించాయి. తొమ్మిదిలో ఆరు స్థానాలు గెలుపొంది కమ్యూనిస్టులు సత్తా చాటారు. 1994లో సిపిఐ ఖమ్మం, ఇల్లందు, బూర్గంపాడు, సుజాతనగర్ అసెంబ్లీ స్థానాలతో పాటు 1996లో భద్రాచలం పార్లమెంటు స్థానాన్ని సైతం గెలుపొందింది.

## ఎమర్జెన్సీలో బలోపేతమైన సిపిఐ...

1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీని విధించినప్పుడు కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు దెబ్బతిన్నాయి. కానీ ఖమ్మం జిల్లాలో సిపిఐ బలోపేతమైంది. 1970 దశకంలో సిపిఐ చేపట్టిన పోరాటాలే ఇందుకు కారణమయ్యాయి. నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు, రజబ్‌అలీ తదితరుల నేతృత్వంలో చారిత్రిక భూ పోరాటాలు నిర్వహించారు. భూ పోరాటం సందర్భంగా భద్రాచలం సమీపంలో తోటపల్లిలో జరిగిన పోలీస్ కాల్పుల్లో వేల్పుల వీరయ్య మరణించాడు. జిల్లా స్థంభించింది. ప్రజలు పోలీసులను తరిమికొట్టి ఆయుధాలను ఎత్తుకెళ్లారు. అదో చారిత్రాత్మక ఘట్టం. గణేశ్వరం, వినోబానగర్, మల్లెలమడుగు, తోటపల్లి మొదలగు వందలాది గ్రామాలు భూ పోరాట కేంద్రాలుగా మారాయి. సిపిఐని ప్రజలు ఆదరించి ఖమ్మం జిల్లాలో ఒక బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టారు.

## గోదావరి జలాలు - బయ్యారం ఐరన్ వోర్...

గోదావరి జలాలను ఖమ్మం జిల్లా భూములకు మళ్లించాలని దుమ్ముగూడెం వద్ద ఆనకట్ట నిర్మించాలని తొలుత పోరాడింది సిపిఐ మాత్రమే. గోదావరి జలాలను చేతపట్టుకుని సిపిఐ నేతలు తెలంగాణలో యాత్రలు నిర్వహించారు. అంతకు ముందు నందికొండ పందికొండ అని కొందరు హేళన చేసినప్పుడు నందికొండ (నాగార్జున సాగర్) సాధన కోసం పోరాడింది కమ్యూనిస్టు పార్టీనే. దుమ్ముగూడెం ప్రాజెక్టు వైఎస్‌ఆర్ శంకుస్థాపన తర్వాత పెరిగిన జాప్యాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో సిఎం ఇంటిని ముట్టడించిన చరిత్ర ఖమ్మం సిపిఐకి ఉంది. బయ్యారం ప్రాంతంలో నెలకొన్న అపారమైన ఐరన్‌వోర్‌ను తరలించుకుపోతుంటే అడ్డుకున్నది సిపిఐ. తొలుత నిరసనతో ప్రారంభించి 2012లో జిల్లాను దిగ్బంధించింది. ఈ దిగ్బంధనం ప్రజా పోరాటాలకు కొత్త ఊపును ఇచ్చింది. సిపిఐ పోరాట ఫలితంగా ఐరన్‌వోర్ లీజును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇది ప్రజా పోరాటం సాధించిన అతి పెద్ద విజయం. సిపిఐ అనుబంధ ఏఐవైఎఫ్ బయ్యారం ఖనిజ సంపద పరిరక్షణ కోసం బయ్యారం నుండి ఖమ్మం కలెక్టరేట్ వరకు పాదయాత్రను నిర్వహించింది. ఎంఎల్‌సిగా పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌ఏగా కూనంనేని సాంబశివరావు చట్ట సభల్లోనూ పోరాడారు.

## తెలంగాణ సాధనోద్యమం సిపిఐ...

తెలంగాణ రాష్ట్ర సాధనకు సిపిఐ నిర్ణయం ఒక కొత్త ఊపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలిపిన తొలి జాతీయ పార్టీ సిపిఐ. తెలంగాణ రాష్ట్ర సాధనకు అప్పటి రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ భద్రాచలం నుంచి బస్సు యాత్ర నిర్వహించారు. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మణుగూరు నుంచి 450 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. ఈ యాత్రలో అప్పటి జెడ్పి వైస్ ఛైర్మన్ బి. అయోధ్య కూడా పాల్గొన్నారు. కూనంనేని అమరణ నిరాహార దీక్ష చేపట్టగా జైలుకు తరలించారు. జైలులో కూడా కూనంనేని దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు అన్ని పార్టీల రాష్ట్ర నాయకులు తరలివచ్చారు. తెలంగాణ సాధనోద్యమంలో ఈ ఘటన కీలక భూమిక పోషించింది.

## ప్రజా పోరాటాలు - 2023 ఎన్నికలు...

ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగిన పోరాటాల్లో సిపిఐ ముందు వరుసలో నిలిచింది. కార్మిక రైతాంగ సమస్యలతో పాటు సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారం కోసం పోరాడింది. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం స్థానం నుండి గెలుపొంది తెలంగాణ శాసనసభలో ప్రాతినిథ్యం సంపాదించింది. పదేళ్ల బిఆర్‌ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని అసంఘటిత , సంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసింది చేస్తున్నది సిపిఐ. ఇంతటి చారిత్రిక నేపథ్యం గల సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో నిర్వహిస్తున్నది.ఈ సభ ఒక చారిత్రిక ఘటనగా, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు నాంది పలకనుంది. అధికారం లేకపోతే ఆరు నెలలు బతకలేని పార్టీలున్న  ఈ దేశంలో వందేళ్లు అధికారానికి దూరంగా ప్రజలతో మమేకమై నిలిచిన సిపిఐ మరో వందేళ్లు పోరాడేందుకు వెనకాడని క్యాడర్‌ను సంసిద్దులను చేస్తుంది. సిపిఐ ఆవిర్భావం ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంక్షేమం తప్ప ఓట్లు, సీట్లు, నోట్లు కాదని సుదర్ఘీ ప్రస్థానం నిరూపించింది.

తమ త్యాగమేది వృథా కారాదని
తమ స్వప్నాలకు రూపముందని
ముగింపకుడి విప్లవమని
మిగిలిన పని మీ వంతని
అంతిమ విజయం మనదని

వందేళ్ల ప్రస్థానంలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ పోరాటపు బరిలో ఒరిగిన యోధుల త్యాగాలతో పునితమైన పోరు భూమి కమ్యూనిస్టు సమర నినాదమే ఖమ్మం.

-ఏనుగు వెంకటేశ్వరరావు, ఖమ్మం.

# రేపు ఖమ్మంలో సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు

- ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ
- అరుణావర్ణంగా భద్రాద్రి జిల్లా కేంద్రం
- భారీ హోర్డింగ్‌లు, కటౌవుట్‌లు, సైన్‌బోర్డులు
- జిల్లా నుండి 15వేల వాహనాల్లో 70వేల మంది తరలింపు
- కూనంనేని సారథ్యం, పాషా ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై 100 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమే గర్విం చేలా ఖమ్మం గుమ్మంలో రేపు (ఆదివారం) శత వసంత ఉత్సవాల ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరగనుంది. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం అనే నినాదం మార్మోగుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సారథ్యం, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలో శత వంసత ఉత్సవాల ముగింపు సభ విజయవంతానికి పనులు పూర్తయ్యాయి. భారత స్వతంత్రాని కంటే ముందే 1925 సం. డిసెంబర్ 26న కాన్పూరులో సిపిఐ ఆవిర్భ వించింది. భారత దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలూత నిన దించిన ఏకైక పార్టీ సిపిఐ. బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం సిపిఐ రాజీలేని పోరాటం సాగిస్తుండటంతో తట్టుకోలేని బ్రిటీష్ పాలకు లు ఆ రోజుల్లో పార్టీపై నిషేదాన్ని విధించారు. పలు రకాల కుట్ర కేసు లు పెట్టి నాయకులను జైళ్ల పాలు చేశారు. అయినప్పటికీ ఎక్కడ బెను కు, తొనుకు లేకుండా కార్మిక, విద్యార్థి, యువజ,రైతు,మహిళా, తది తర ప్రజా సంఘాలను బలంగా నిర్మించి వెట్టి చాకిరీ , దోపిడీ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఆ నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు, త్యాగాలు, రక్త తర్పణాలతో ప్రజలు మెచ్చిన పార్టీగా వారి గుండెల్లో చెరగని మద్ర వేసుకుని ముందుకు సాగుతోంది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సిపిఐ చేసిన, చేస్తున్న అనేక పోరాటాలు పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాయి. నిరంకుశ నిజాంకి వ్యతిరేకంగా సాగించిన తెలంగాణ సాయుధ పోరా టంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలు చేశారు. భూమి లేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని సిపిఐ పంచింది. ఈ క్రమం లో నిజాం పాలన నుండి సుమారు మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించింది. అదే విధంగా చిన్నరాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావిం చిన సిపిఐ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలినాళ్ల నుండి తన గళాన్ని వినిపించింది. ఆఖరికి తెలంగాణ మలిదశ ఉధ్యమంలో పెద్దన్న పాత్ర పోషించి స్వరాష్ట్ర సాధనలో తనదైన పాత్రను కమ్యూనిస్టు పార్టీ పోషించింది. ఈ వందేళ్ల మహత్తర ఉధ్యమాల ప్రయాణంలో సిపిఐ చేసిన అనితర త్యాగాలు, అలు పెరగని పోరాటాలు అజరామరం.

### అరుణ వర్ణం...

ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదులుకుని, కొత్తగూడెం, చుంచు పల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి.




అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్త గూడెం సూపర్ బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టు కుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సంద డిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తు న్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లు తుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది.

### జిల్లా నుండి 70 వేల మంది...

ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదు లుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్ప టికే పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమ గ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీ లు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతిని ధులు తరలివస్తున్నారు. ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్ జిత్ కౌర్, జి.కె.కాంగో, రామకృష్ణ పాండ, అనీరాజా, గిరీష్ శర్మ, కె ప్రకాష్ బాబు, సందోష్ కుమార్, ఎంపి సంజయ్ కుమార్, పల్లా వెంక టరెడ్డి, కె రామకృష్ణ, పల్లబ్ సేన్ గుప్త, సిపిఐ జాతీయ కంట్రోల్ కమీ షన్ చైర్మన్ కె నారాయణ తదితరులు హాజరవనున్నారు.

# రేపు ఖమ్మంలో ముఖ్యమంత్రి పర్యటన

-రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు
-జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు ప్రారంభం
-ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** ఈనెల 18న ఖమ్మం జిల్లాలో ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఖమ్మం పర్యటన నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం మద్దులపల్లి నర్సింగ్ కళాశాల వద్ద జిల్లా ఇంచార్జి కలెక్టర్ డా॥ పి.శ్రీజ, ఖమ్మం పోలీస్ కమి షనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి ముఖ్య మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సంబం ధిత జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజక వర్గంలో రూ. 362 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పను లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారన్నారు. మద్దులపల్లిలో జెఎన్‌టియు కళాశాల భవన నిర్మా ణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్‌కు ముఖ్యమంత్రి శంకు స్థాపన చేస్తారని తెలిపారు. నూతన మార్కెట్ యార్డు, కూసుమంచిలో వంద పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్‌ను ముఖ్య మంత్రి ఆవిష్కరిస్తారన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభో త్సవం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇంచార్జి మంత్రి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా లతో పాటు తాను కూడా పాల్గొంటానని తెలి పారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక కార్పోరే షన్, ఆరు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికలకు సంబంధించి ముఖ్య కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహిస్తారని తెలి పారు. ఈ సమావేశానికి ఆయా డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్య కర్తలు హాజరు కావాలని తెలిపారు. మేడారాన్ని జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుం దని ప్రతి రెండేళ్లకు జాతర జరుగుతుందన్నారు. ఈసారి జరిగే జాత రకు ప్రత్యేకత ఉందని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అక్కడ కాకతీయుల రాతి కట్టడాల తరహాలో సుందరీకరణ, శాశ్వత రాతి కట్టడాలను అద్భుతంగా నిర్మించామన్నారు. పూజారుల సూచనల ప్రకారం జనవరి 19న మేడారం అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి తెలిపారు. జనవరి 18న సాయంత్రం మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరుగుతుంద న్నారు. కుంభమేళ తరహాలో మేడారం జాతరకు ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు టిజిబి బ్యాంక్‌లో చోరీకి యత్నం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు టిజిబి బ్యాంక్‌లో చోరీకి ప్రయత్నం చేసిన సంఘ టన చోటు చేసుకుంది.. ఈ సంఘటనకు సంబంధించి బ్యాంకు అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... కల్లూరు పట్టణంలోని మెయిన్ సెంటర్లో జాతీయ రహదారి ప్రక్కనగల టిజిబి బ్యాంకులో ఎడమ భాగంలో గల ఓ కిటికీ చువ్వను గ్యాస్ కట్టర్ తో కట్ చేసి లోపలికి ప్రవేశించాడు. సదరు యువకుడు 30 సంవ త్సరాల వయసులో ముసుగు ధరించి బ్యాంకు లోపల ప్రవేశించాడని సమాచారం. లోపల కూడా సేఫ్ రూమ్ లో గల గ్రీసుకు గల తాళాలను కూడా కట్టర్ తో తొలగించాడు. సేఫ్ రూమ్ లో ఇరువైపులో ఉన్న లాకర్ రూమ్‌కు, క్యాష్ రూమ్ కు గల గ్రిల్స్ కు ఉన్న తాళాలు తొలగిం చాడు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో బ్యాంకు లోపల ప్రవేశించిన సదరు యువకుడు మూడు గంటల వరకు చోరీకి యత్నం చేశాడు. చోరీకి సమయం మించుకోవడంతో తెల్లవారు జామున మూడు గంటల వరకు చోరీయత్నానికి ప్రయత్నించి విఫలమైనాడు. బ్యాంకులో ఎలాంటి నగదు కానీ ఇతరత్రా వస్తువులు గాని చోరీ కాలేదు. క్యాష్ గోల్డ్ లాకర్ సురక్షితంగా ఉన్నాయి. శుక్రవారం ఉదయం 9:30కు విధి నిర్వహణలో భాగంగా బ్యాంకు అధికారులు తాళాలు తెరిచి బ్యాంకు లోపల ప్రవేశించగా చోరీయత్నం జరిగిన సంఘటన అధికారులు గమ నించారు. ఈ సంఘటనపై బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో సత్తు పల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, ఎస్సై హరితలుబ్యాంకు లో సందర్శించి చోరీ అయిన సంఘట నపై సమాచారం సేకరించారు. దుండగుడు చోరీయత్నం కు పాల్పడిన సంఘటనపై సీసీ ఫుటేజ్ లను సేకరించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# మున్సిపాలిటీ కార్మికుడు మృతి

–సంతాపం తెలిపిన మున్సిపల్ కార్మికులు



**ప్రజాపక్షం/కల్లూరుః** సత్తుపల్లి మున్సిపా లిటీ కార్మికుడు పుల్లారావు (40) గురు వారం గుండెపోటుతో అకస్మాత్తుగా విధి నిర్వహణలో మృతి చెందడంతో శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు శుక్ర వారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో ఉండి మధ్యాహ్న సమయంలో ఆయన చిత్రపటా నికి నివాళులర్పించి మునిసిపల్ కార్యా లయం ముందుప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం ఏఐటీయూసీ మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆయన మృతి ఏఐటియుసి కార్మిక సంఘానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మండల ఏఐటీ యూసీ నాయకులు దామల దయాకర్ రావు, మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓడల కృష్ణమూర్తి , వజీర్మియా, సుధాకర్, చింతపల్లి శ్రీను, చిన్న ,కట్ట నరసింహా రావు, జెనుగు మణిరాజు, బాబుగౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

-ఇద్దరికీ గాయాలు



**ప్రజాపక్షం/పెనుబల్లిః** పెనుబల్లి మండలంలో శుక్రవారం జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృత్యువాత చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద శుక్రవారం ఉదయం గుర్తు తెలియని కాంటైనర్ వాహనం బైక్ ని ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన పెను బల్లి గ్రామానికి చెందిన మారుతి నారాయణగా గుర్తించారు. సత్తుపల్లిలో తన కుమార్తె వద్దకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన నారాయణను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి అరగంటసేపు పైగా సిపిఆర్ చేసి ప్రయత్నించిన ఫలితం దక్క లేదు. నారాయణ మృతితో పెనుబల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తుమ్మలపల్లి గ్రామ శివారులో వియ్యం బంజర వైపు వస్తున్న కారుని ఎదు రుగా బైక్ ఢీకొట్టడంతో బైక్ పై వెళుతున్న మండాల పాడు గ్రామానికి చెందిన సన్నల మారేశ్వ రరావుకి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలికి చేరుకున్న వియం బంజర్ పోలీసులు పోలీసు వాహనంలో ఉటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలపై వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ ఘటన స్థలాలను పరిశీలించి విచారణ చేపట్టారు.

# గుండెపోటుతో మున్సిపల్ డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పండుగ రోజు సత్తుపల్లిలో విషాదం నిండుకుంది. మున్సిపల్ డ్రైవర్ ఒకరు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన పలువురిని కలవరపరిచింది. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన తడికమళ్ళ పుల్లారావు కొంతకాలంగా మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ గా సేవలందిస్తు న్నారు. గురువారం విధుల్లో భాగంగా ట్రాక్టర్ నడుపుతుండగా గుండెపోటు వచ్చింది, ఆసుపత్రికి చేర్చారు. అప్పటికే మృతి చెందినట్లుగా డాక్టర్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్యా పిల్లలున్నారు. మున్సిపల్ ఉద్యోగి మృతి పట్ల శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి లభించే సౌక ర్యాలు వచ్చేలా చూస్తామన్నారు. డ్రైవర్ మృతి పట్ల బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం తదితర పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.